News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :203 | ఖమ్మం | బుధవారం సెప్టెంబర్ 3, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఎవరూ అలా ట్రై చేయొద్దు..
# ఈ తరానికి ఒకే 'వైఎస్ఆర్.. ఒకే కేవీపీ

- పక్కకు జరిగితే చాలు.. కుర్చీలో కూర్చుని నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు: రేవంత్ రెడ్డి
- అనుభవంతో చెబుతున్నానన్న రేవంత్ రెడ్డి
- హెూటల్ దసపల్లాలో 'వైఎస్ఆర్ స్మారక పురస్కారం-2025' ప్రదానోత్సవ కార్యక్రమం
- వైఎస్ ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఎన్ని ఆటంకాలు వచ్చినా.. ఎస్ఎల్ బీసీ టన్నెల్ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి భావించారని.. ఇందులో భాగంగానే నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీరు అందించే లక్ష్యంతో ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులు చేపట్టారని గుర్తు చేశారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని.. పదేళ్ల పాటు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్బీసీ టన్నెల్లో ప్రమాదం జరిగిందని అన్నారు. ఇదే విధంగా.. తుమ్మడిహెట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మించి రంగారెడ్డి జిల్లాకు నీరు ఇవ్వాలని వైఎస్ఆర్ సంకల్పించారు. కానీ గత బీఆర్ఎస్ సర్కార్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రంగారెడ్డి జిల్లాను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. మంళవారం (సెప్టెంబర్ 2) హైదరాబాద్‌లోని హెూటల్ దస్పల్లాలో వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు.

వివరాలు 2లో..

# కవితపై వేటు

**భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెన్షన్**

**అధినేత కేసీఆర్ సంచలన నిర్ణయం**

- పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఆమె వ్యవహరిస్తున్నారని ప్రకటన విడుదల
- పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా యోచనలో కవిత
- నేడు భవిష్యత్ కార్యాచరణ వెల్లడి



తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఆమె వ్యవహరిస్తున్నందున కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత రాష్ట్ర సమితి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. "పార్టీ ఎమ్మెల్సీ కె.కవిత ఇటీవల

వివరాలు 2లో..



# కవిత కొత్త పార్టీ టీఆర్ఎస్!?

**స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?**

**బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికీ రిజైన్!**

- పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన్!
- పరిశీలనలో పార్టీ సిమిలర్ నేమ్స్
- నేడు ప్రెస్ మీట్ లో కీలక అంశాల వెల్లడి
- ఎవరి బండారం బయటపెట్టబోతున్నారు?
- హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ వ్యవహారం

వివరాలు 2లో..

### ప్రెస్ మీట్‌పై ఉత్కంఠ

ఎమ్మెల్సీ కవిత నిన్నసాయంత్రం మీడియాతో మాట్లాడుతారని సమాచారం అందింది. అనూహ్యంగా తన మీడియా సమావేశాన్ని నేడు వాయిదా వేసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు పార్టీలోనే కొనసాగుతూ నిరసన గళం వినిపించిన కవిత సస్పెన్షన్ తర్వాత ఏం మాట్లాడబోతున్నారనేది హాట్ టాపిక్ గా మారింది. ఎవరిని టార్గెట్ చేయబోతున్నారు..? ఎవరి బండారం బయటపెట్టబోతున్నారు. ఆమె రాజకీయ వ్యూహం ఏమిటి అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ నాయకులు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

# టోకెన్ దొరికితేనే యూరియా

- గ్రామాల్లో భారీగా బారులు తీరుతున్న రైతులు
- మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పీఏసీఎస్ గోదాం వద్ద బారులు తీరిన రైతులు

వివరాలు 2లో..





# నువ్వు ఉంటేంతా.. పోతే ఎంతా..

**కేటీఆర్, హరీష్ రావే మాకు ముఖ్యం: సత్యవతి రాథోడ్**

వివరాలు 2లో..

## దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు



- వైఎస్ఆర్ 16వ వర్ధంతి
- నివాళులు అర్పించిన కుమార్తె షర్మిల
- ప్రజల గుండెల్లో నాన్న ఇప్పటికీ బతికే ఉన్నారని భావోద్వేగ వ్యాఖ్యలు
- దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ ఫొటో పెట్టి పూజలు చేస్తున్నారని వెల్లడి

వివరాలు 2లో..



# చైనా ఆయుధ పాటవం

- నేడు బీజింగ్‌లో తొలిసారి భారీ ప్రదర్శన
- జిన్‌పింగ్, పుతిన్, కిమ్ సహా 26 దేశాల నేతల హాజరు

వివరాలు 2లో..

## కవితను కాంగ్రెస్ పార్టీలో
# చేర్చుకునే ప్రసక్తే లేదు

- బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్...
- కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఆమె సస్పెన్షన్ బీఆర్ఎస్ అంతర్గత వ్యవహారమని వ్యాఖ్య
- అవినీతి సొమ్ము పంపకాలలో తేడాతోనే కవిత వ్యాఖ్యలు చేశారన్న టీపీసీసీ చీఫ్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన అవినీతిని ఆమె బయటపెట్టాలని డిమాండ్



ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని, ఆమె అవసరం తమ పార్టీకి ఏమాత్రం లేదని తేల్చి చెప్పారు. కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడం పూర్తిగా ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని, దానితో తమకు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కవిత చేసిన తాజా వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు రావడం వల్లే ఇప్పుడు కవిత ఆరోపణలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన

వివరాలు 2లో..

**నేర చరిత్ర ఉంటే దేశంలోకి**

# నో ఎంట్రీ!

**విదేశీయులపై కేంద్రం కఠిన వైఖరి..**



- గతంలో నేరాలకు పాల్పడిన విదేశీయుల రీఎంట్రీపై నిషేధం
- వారి కోసం ప్రత్యేక నిర్బంధ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- సరిహద్దుల్లో అక్రమ వలసదారులను అడ్డుకోవాలని సూచన
- పాక్, చైనా, అఫ్ఘనిస్థాన్ దేశస్థులకు కొన్ని ప్రాంతాల్లో ప్రవేశం బంద్
- భారత్‌లో పనిచేసే విదేశీ ఉద్యోగులకు సైతం కొత్త షరతులు

దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో గతంలో నేరాలకు పాల్పడి, దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న విదేశీయులు తిరిగి దేశంలోకి ప్రవేశించకుండా కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..



## సుగాలి ప్రీతి కేసులో కీలక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం

- సుగాలి ప్రీతి కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వ నిర్ణయం
- ఈ కేసుపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి
- కేబినెట్ సమావేశంలో చర్చకు రానున్న అంశం

వివరాలు 2లో..

## నేర చరిత్ర ఉంటే దేశంలోకి నో ఎంట్రీ!

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.గతంలో భారత్‌కు వచ్చి గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాలు, హత్యలు, అత్యాచారాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడి దోషులుగా తేలిన విదేశీ పౌరులను గుర్తించి, వారిని మళ్లీ దేశంలోకి అడుగుపెట్టనీయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని హెూంశాఖ స్పష్టం చేసింది. ఒకవేళ అలాంటి వారు దేశంలో ఎక్కడైనా కనిపిస్తే తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సూచించింది. ఇందుకోసం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఇమ్మిగ్రేషన్ ఫారినర్స్ చట్టం (2025) ప్రకారం ప్రత్యేక హెూల్డింగ్ సెంటర్లు లేదా నిర్బంధ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.సరిహద్దుల వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేయాలని హెూంశాఖ ఆదేశించింది. అక్రమ వలసదారులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు సరిహద్దు రక్షణ దళాలు, కోస్ట్ గార్డులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపింది. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, చైనా, పాకిస్థాన్‌లలో జన్మించిన వారికి భారత్‌లోని కొన్ని సున్నితమైన సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించడంపై నిషేధం విధించింది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, లడఖ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రదేశాలకు వారు వెళ్లకుండా చూడాలని పేర్కొంది. అంతేకాకుండా, భారత్‌లో ఉద్యోగం చేయడానికి సరైన వీసా ఉన్న విదేశీయులు సైతం స్థానిక అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీరు, పెట్రోలియం వంటి కీలక రంగాల్లోని ప్రైవేటు సంస్థల్లో చేరకూడదని కొత్త షరతు విధించింది. పర్వతారోహణ వంటి కార్యక్రమాలు చేపట్టాలంటే కూడా తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.

## సుగాలి ప్రీతి కేసులో కీలక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన సుగాలి ప్రీతి కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీనికి సంబంధించి త్వరలోనే సీబీఐకి అధికారికంగా లేఖ రాయనుంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన సీఐడీ ఉన్నతాధికారులతో సమావేశమై కేసు పురోగతిపై ఆరా తీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి గళం విప్పుతున్న విషయం తెలిసిందే. అప్పట్లో ఆయన కర్నూలు వెళ్లి సుగాలి ప్రీతి కుటుంబాన్ని పరామర్శించి, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆనాడు పవన్ కల్యాణ్ ఒత్తిడితో గత వైసీపీ ప్రభుత్వం కేసు విచారణలో కొంత కదలిక తీసుకువచ్చినప్పటికీ, అప్పటికే కీలకమైన సాక్ష్యాధారాలు లేకుండా పోయాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో, కేసును నిష్పక్షపాతంగా విచారించాలంటే సీబీఐ జోక్యం అవసరమని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఎల్లుండి జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, అధికారికంగా ఆమోదముద్ర వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ ఆమోదం తర్వాత, కేసును సీబీఐకి బదిలీ చేసే ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించనుంది.

## దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఘన నివాళులు అర్పించారు. తన తండ్రి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఇప్పటికీ ఎందరో తమ ఇళ్లలో దేవుడిగా పూజిస్తున్నారని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు."వైఎస్ఆర్ గారిది అద్భుతమైన జీవితం. దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు. ఆయన మరణించి 16 ఏళ్లు అయినా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఇప్పటికీ దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ గారి ఫోటో పెట్టి పూజిస్తున్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి గొప్ప పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టినవి. ఈ పథకాలతో లబ్ధి పొందని తెలుగు గడపే లేదు. వైఎస్ఆర్ గారిని గుండెల్లో పెట్టుకొని పూజించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. వైఎస్ఆర్ గారు చనిపోయాక ఆ బాధను జీర్ణించుకోలేక గుండె పగిలి 700 మంది చనిపోయారు. ఈ సందర్భంగా వారికి కూడా మనసారా నివాళులు అర్పిస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

## టోకెన్ దొరికితేనే యూరియా

యూరియా బస్తాల కోసం రైతుల అవస్థలు తీరడంలేదు. నిల్వలు రావడంతో తమకు దొరుకుతుందో లేదోనన్న ఆందోళనతో వేకువ జామునుంచే బారులు తీరుతున్నారు. మహబూబాబాద్‌కు మంగళవారం 2,300 యూరియా బస్తాలు రావడంతో అధికారులు మహబూబాబాద్, శనిగపురం, అమనగల్, జమాండ్లపల్లి, సిక్రిందాబాద్‌తండాల్లో పంపిణీ చేశారు. శనిగపురం, డోర్నకల్‌లలో టోకెన్ల కోసం భారీ సంఖ్యలో తరలివచ్చారు. నీ మెదక్ జిల్లా శివ్వంపేటలోని సహకార సంఘం వద్దకు మంగళవారం వివిధ గ్రామాల నుంచి వేయి మందికిపైగా రైతులు తరలివచ్చారు. ఒక రైతుకు ఒక్కోటి చొప్పున 850 బస్తాలు పంపిణీ చేశారు. దొరకని వారు నర్సాపూర్-తూప్రాన్ జాతీయ రహదారిపై రెండుసార్లు రాస్తారోకో చేశారు. స్థానిక ఏవో లావణ్య, సహకార సంఘం సీఈవో మధు వారికి నచ్చజెప్పి బుధవారం పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. నీ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలకు యూరియా వస్తోందని మంగళవారం తెల్లవారుజామునే రైతులు తరలివచ్చారు. ఎంతసేపు ఎదురుచూసినా రాకపోవడంతో కరీంనగర్-జగిత్యాల హైవేపై రాస్తారోకో చేశారు. పోలీసులు బలవంతంగా ధర్నా విరమింపజేయగా... మరో గంట తర్వాత కురిక్యాల వంతెనపై మళ్లీ బైఠాయించారు. ఎట్టకేలకు మధ్యాహ్నం యూరియా లారీ రావడంతో 200 మంది రైతులకు రెండు బస్తాల చొప్పున అందజేశారు. వీణవంక, తిమ్మాపూర్, గన్నేరువరం, చిగురుమామిడి మండలాల్లోనూ రైతులు ఆందోళనలు చేశారు.

**లారీ ఎక్కి.. పోలీసులకు మొక్కి..**

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారిపేటలో మంగళవారం రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రైతువేదిక వద్ద వరుసలో నిల్చున్నారు. స్టాకు లేదని తెలిసి 365 హైవేపైకి చేరుకున్నారు. అంతలోనే యూరియా లోడుతో మహబూబాబాద్ జిల్లాకు వెళ్తున్న లారీ కనిపించింది. దాన్ని నిలిపివేసి ఓ మహిళా రైతు తాళ్ల సాయంతో లారీ పైకెక్కారు. పోలీసులు ఆమెను దింపేందుకు ప్రయత్నించగా.. మీకు దండం పెడతా యూరియా ఇప్పించండి అంటూ వేడుకున్నారు. స్థానిక ఏవో బుధవారం యూరియా పంపిస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

## కవిత కొత్త పార్టీ టీఆర్ఎస్!? ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారని తెలుస్తోంది. రేపు మధ్యాహ్నం నిర్వహించబోయే ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే అంశాన్ని కూడా వెల్లడిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు తన పార్టీ పేరు టీఆర్ఎస్ అని ఉండేలా కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఆమె తెలంగాణ జాగృతి పేరుతో స్వచ్ఛంద సంస్థ నడుపుతున్న విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో ఆమె భారత జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు.కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. అదే విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం 72 గంటల దీక్షకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో తన సొంత సంస్థ జాగృతిని పార్టీగా మార్చుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే ఆమె ప్రధానంగా బీఆర్ఎస్ కోల్పోయిన 'తెలంగాణ' అనే పదాన్ని భుజానికి ఎత్తుకోనున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాజ్య సమితి, తెలంగాణ రైతు సమితి లాంటి పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో తెలంగాణ రాజ్య సమితి ఇప్పటికే గుర్తింపు పొందని పార్టీల విభాగంలో రిజిస్టర్డ్ అయి ఉంది. టీఆర్ఎస్ కు సిమిలారిటీ గా ఉండే పేర్ల కోసం ఆమె ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.

## నువ్వు ఉంటేంతా.. పోతే ఎంతా.. కేటీఆర్, హరీష్ రావే మాకు ముఖ్యం

హైదరాబాద్: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దని ముందే హెచ్చరించినా ఎమ్మెల్సీ కవిత తన తీరు మార్చుకోలేదని.. అందుకే ఆమెను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. కవిత సస్పెన్షన్ వ్యవహారంపై మంగళవారం (సెప్టెంబర్ 2) బీఆర్ఎస్ మహిళ నేతలు తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కవితను సస్పెండ్ చేయడంతో పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదనే సందేశాన్ని కేసీఆర్ స్పష్టంగా ఇచ్చారన్నారు.

పార్టీకి వ్యతిరేకంగా కవిత మాట్లాడిన మాటలు లక్షలాది మంది కార్యకర్తలను బాధపెట్టాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టి నాటి నుంచి కేసీఆర్?కు హరీష్ రావు కుడిభుజంగా ఉన్నారని.. అలాంటి హరీష్ రావుపై కవిత ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదన్నారు. కవిత కొన్నాళ్లు కేటీఆర్?పై.. ఇప్పుడు హరీష్ రావుపై విమర్శలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.
కవిత వెనక ఎవరో ఉండి అలా మాట్లాడిపిస్తున్నట్లు మాకు అనిపిస్తుందన్నారు. కవితకు కేసీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని.. ఆమె తీర్పు మార్చుకుంటే బాగుండేదన్నారు.
కొంతకాలంగా కవిత మాట్లాడుతున్న తీరు బీఆర్ఎస్?కు నష్టం జరిగిందని..

ఆమె కామెంట్స్?తో పార్టీ కార్యకర్తలు బాధపడ్డారన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసమే కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారన్నారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అని మీరు అంటే.. మీరు ఉంటే ఎంత పోతే ఎంత అని పార్టీ అంటుందని కవితకు కౌంటర్ ఇచ్చారు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.

# కవితపై వేటు

తెలంగాణ భవన్‌లోనే వ్యాఖ్యలు

కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికు నష్టం కలిగించే రీతిలో ఉన్నందున.. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయం తీసుకున్నారు" అని పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు సంతకాలతో అధికారిక ప్రకటన వెలువడింది. కవితను సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు స్వాగతించారు. మరోవైపు తన భవిష్యత్ కార్యాచరణపై కీలక అంశాలను కవిత బుధవారం వెల్లడించనున్నట్లు తెలిసింది.
పార్టీ రజతోత్సవ సభ అనంతరం వెలుగులోకి విభేదాలు
2014లో తొలిసారి నిజామాబాద్ నుంచి ఎంపీగా గెలుపొందిన కవిత.. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చెందారు. అనంతరం నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పార్టీ ఆమెకు అవకాశమిచ్చింది. అందులో గెలుపొంది.. శాసనమండలిలో అడుగుపెట్టారు.
2023 శాసనసభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి అనంతరం.. కవిత దిల్లీ మద్యం కేసులో అరెస్టయ్యారు.
బెయిలుపై విడుదలైన అనంతరం కొంత కాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఆమె.. తర్వాత బీసీ నినాదంతో ప్రజల్లోకి వెళ్లారు. భారత రాష్ట్ర సమితి పాలనలో సామాజిక న్యాయం జరగలేదంటూ కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీ నేతలను ఉలికిపాటుకు గురిచేశాయి. అధిష్ఠానానికి సమాచారం ఇవ్వకుండా జిల్లాల్లో బీసీ ఉద్యమ సమావేశాలు నిర్వహించడం పార్టీ పెద్దలను అసహనానికి గురిచేసిందనే చర్చ అప్పుడే మొదలైంది.
గత ఏప్రిల్‌లో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభలో తన ఫొటో లేకపోవడం పట్ల కూడా కవిత అసంతృప్తికి గురైనట్లు ఆమె సన్నిహిత వర్గాల్లో చర్చ జరిగింది. తన వెనుక కొందరు కుట్ర చేస్తున్నారని ఆమె చేశారు.
రజతోత్సవ సభ అనంతరం కేసీఆర్‌ను ఉద్దేశించి కవిత రాసిన లేఖ ఆమె అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు లీక్ కావడంతో.. హైదరాబాద్ తిరిగి రాగానే విమానాశ్రయంలో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి కేసీఆర్‌కు అనేకసార్లు లేఖలు రాశానని, కొందరు కుట్రపూరితంగా ఆ లేఖను బయటపెట్టారని ఆరోపించారు. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని, పార్టీలో కోవర్టులున్నారన్నారు. ఈ క్రమంలోనే తన నివాసంలో కవిత మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. తాను జైల్లో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితిని భాజపాలో విలీనం చేసే ప్రతిపాదనను తీసుకొచ్చారని చేసిన వ్యాఖ్యలు పార్టీలో ప్రకంపనలు సృష్టించాయి. అప్పుడే ఆమెపై పార్టీ చర్య తీసుకుంటుందనే చర్చ జరిగింది.
కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ వద్దకు కేసీఆర్ విచారణకు బయలుదేరే సందర్భంలో ఎర్రవల్లి నివాసానికి వెళ్లిన కవితతో.. కేసీఆర్ మాట్లాడలేదని అప్పట్లో ప్రచారం జరిగింది. ఇటీవల తన కుమారుడు ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికాకు వెళ్తున్న సందర్భంలోనూ తండ్రి ఆశీర్వాదం కోసం వెళ్లిన కవితకు నిరాశే ఎదురైందని పార్టీ వర్గాలు చెప్పాయి. ఈ క్రమంలోనే కవితను ఉద్దేశించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి నాయకులు స్పందించకపోవడం కూడా ఆమెలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది.
ఈ పరిణామాల నేపథ్యంలోనే భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్ష పదవి నుంచి కవితను తొలగించడంతో వివాదం మరింత ముదిరింది. తనపై కొందరు కుట్రలు చేస్తున్నారని ఈ సందర్భంగా లేఖలో ఆమె ఆరోపించారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం సీబీఐ విచారణ కోరిన నేపథ్యంలో కవిత విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి.. కాళేశ్వరం అవినీతిలో హరీశ్‌రావు, సంతోష్‌ల పాత్ర ఉందంటూ చేసిన వ్యాఖ్యలు భారత రాష్ట్ర సమితిలో అలజడి సృష్టించాయి. కవిత వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టం కలగజేస్తున్నాయని అధినేత వద్ద కొందరు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ సహా పలువురు నేతలు సమావేశమై ఈ అంశంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ వ్యవహారంపై పార్టీ సీనియర్లతో పాటు.. పార్టీ జిల్లా శాఖల అధ్యక్షులు, నాయకులు, సామాజిక మాధ్యమాల ద్వారా కార్యకర్తలు, అభిమానుల అభిప్రాయాలను కేసీఆర్ తెలుసుకున్నారని పార్టీ వర్గాలు చెప్పాయి. అనంతరం కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత నిర్ణయం తీసుకున్నారు.

**సన్నిహితులతో కవిత సమావేశం..**

పార్టీ నుంచి సస్పెండ్ చేశారని తెలుసుకున్న కవిత.. జాగృతి నాయకులు, సన్నిహితులతో సమావేశమయ్యారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడంతోపాటు ఎమ్మెల్సీ పదవినీ వదులుకోవాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. కొత్త పార్టీ ఏర్పాటుపైనా ఆమె సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. కవిత సస్పెన్షన్ వార్త తెలియగానే.. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయానికి మద్దతుదారులు భారీగా తరలివచ్చి ఆమెకు అనుకూలంగా నినాదాలు చేశారు.

## ఎవరూ అలా ట్రై చేయొద్దు.. ఈ తరానికి ఒకే 'వైఎస్ఆర్.. ఒకే కేవీపీ

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్?గా హాజరయ్యి.. సుభాష్ పాలేకర్?కు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తుందని.. మన సంపద విదేశాలకు వెళ్లొద్దంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా రైతులు సేంద్రీయ ఎరువును ఉపయోగించాలని సూచించారు.

**ఉచిత విద్యుత్ అంటే వైఎస్ఆర్:**

ఇవాళ ఉచిత విద్యుత్ ఎవరిచ్చినా జనం వైఎస్ఆర్?నే గుర్తుకు తెచ్చుకుంటారని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. భవిష్యత్?లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేశారని కొనియాడారు. వైఎస్ తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఇవాళ ఎవరూ అధికారంలోకి రావాలన్న ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందేనన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనిసాగిస్తుందని చెప్పారు. రూపాయికి కిలో బియ్యం స్థానంలో ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రుణమాఫీ అమలు చేశామని.. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశామని గుర్తు చేశారు.

**ఈ తరానికి ఒకే వైఎస్ఆర్.. ఒకే కేవీపీ:**

ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ రామచంద్రరావు ఉంటారని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి.. అన్నీ చేసి పెట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. నేను మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని కొందరు నాతో అంటుంటారు. కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో నేను చెప్తుంటానన్నారు సీఎం రేవంత్. కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదని.. ఎవరూ అలా ట్రై చేయొద్దని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ రోజుల్లో మనం కొంచెం పక్కకు జరిగితే మన సీట్లో కూర్చోవడానికి ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

## కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదు

అవినీతి బాగోతాన్ని కవిత పూర్తిగా బహిర్గతం చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాజకీయాల్లో ఒ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కఠిన చర్యలు తీసుకున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆమెను పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలోని కీలక నేతలు హరీశ్ రావు, సంతోష్ రావులపై కవిత బహిరంగంగా విరుచుకుపడిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది.అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యుడు మేఘా కృష్ణారెడ్డిపై కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రతిష్ఠకు వీరే మచ్చ తెచ్చారని ఆమె ఆరోపించారు. కేసీఆర్ చుట్టూ ఉన్న కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పెద్ద కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారని, వారి వల్లే ఇప్పుడు కేసీఆర్ సీబీఐ విచారణను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ఐదేళ్లు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్ రావుకు ఈ విషయంలో ప్రధాన పాత్ర లేదా?" అని కవిత సూటిగా ప్రశ్నించారు. కవిత వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంది.

## చైనా ఆయుధ పాటవం

బీజింగ్, సియోల్: రక్షణ రంగ దిగ్గజాల్లో ఒకటైన చైనా బుధవారం తన ఆయుధ పాటవాన్ని ప్రదర్శించనుంది. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై తాము సాధించిన విజయానికి 80 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ఏర్పాటు చేసింది. అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ జామింగ్ వంటి హార్డ్‌వేర్ వ్యవస్థల్ని తొలిసారి ప్రపంచం ముందు ప్రదర్శించబోతోంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ సహా 26 దేశాల అగ్రనేతలు దీనికి హాజరవుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రతిష్ఠాత్మక తియానన్మెన్ స్క్వేర్ వద్ద జరిగే కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించనున్నారు. అమెరికాకు ఏమాత్రం తీసిపోని అనేక ఆయుధాలను చైనా సైన్యం ప్రదర్శించనుంది. వీటిలో నాలుగో తరం యుద్ధ ట్యాంకులు, అత్యాధునిక విమానాలు, హైపర్‌సోనిక్ క్షిపణులు వంటివి ఉంటాయి. అమెరికా తన బలాన్ని చాటేందుకు జూన్‌లో ఇలాంటి ప్రయత్నమే చేసింది.

**పుతిన్ నా పాత మిత్రుడే: జిన్‌పింగ్**

పుతిన్ మంగళవారం జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఆయన్ని తన పాత మిత్రుడుగా జిన్‌పింగ్ పేర్కొని సాదరంగా స్వాగతించారు. షీ తన ప్రియమిత్రుడు అని పుతిన్ చెప్పారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలైనప్పటి నుంచి చైనా-రష్యా బంధం బలపడుతూ వస్తోంది. 30 రోజుల చెల్లుబాటుతో.. వీసా అవసరం లేకుండా చైనాలోకి వచ్చేందుకు రష్యా పర్యాటకులను ఈ నెల నుంచే అనుమతించాలని తాజా సమావేశంలో నిర్ణయం కుదిరింది. గ్యాస్ సరఫరాపైనా ఒప్పందాలు ఖరారయ్యాయి.

**జిన్‌పింగ్‌తో షెహబాజ్, మునీర్ భేటీ**

ఫీల్డ్ మార్షల్‌గా బాధ్యతలు తీసుకున్న పాకిస్థాన్ సైన్యాధిపతి ఆసిం మునీర్ మంగళవారం జిన్‌పింగ్‌తో తొలిసారి భేటీ అయ్యారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా పాల్గొన్నారు.

**బుల్లెట్ ప్రూఫ్ రైలులో కిమ్**

ఉత్తర కొరియా అధినేత కింగ్‌జోంగ్ ఉన్ బుల్లెట్ ప్రూఫ్ రైలులో బీజింగ్ చేరుకున్నారు. 2023 తర్వాత ఆయన దేశం దాటడం ఇదే తొలిసారి. అమెరికా, దాని మిత్ర దేశాల ఆంక్షలతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న ఉత్తర కొరియాకు చైనా నుంచి పూర్తి మద్దతు అందుతోంది. రష్యాకు ఉత్తర కొరియా తన సైనికులను పంపుతోంది. ఇప్పుడు ఈ మూడు దేశాధినేతలు ఒక వేదిక వద్ద కనిపించనుండటం వారి మధ్య బలపడుతోన్న బంధానికి నిదర్శనంగా నిలవనుంది. పుతిన్, కిమ్‌లను తమవైపు ఆకట్టుకునేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు గండికొట్టేలా ముగ్గురినీ ఒక్కచోటకు చేర్చడం చైనా వ్యూహంగా చెబుతున్నారు. ఈ ప్రదర్శనకు హాజరు కావద్దని ప్రపంచ నేతల్ని జపాన్ కోరింది.

# రైతులు అవస్థలు



సెప్టెంబర్ 2 ( సీ కే న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో రైతుల అవస్తలు.
%హ్జూ శ్రీబ% రాక సిగ్నల్ సరిగా రాక పొద్దున 6 గంటలనుండి ఇప్పుడు 1.30 వరకు వచ్చిన బస్తాలు 266 ఇప్పడి వరకు కేవలం 123 బస్తాలు మాత్రమే ఇచ్చినారు
ఒక్క యూరియా బస్తా కొరకు రైతులు దాదాపు 7 గంటలుగా వేసిచూస్తున్న రైతులు.
పొద్దటి నుంచి రైతులు తిండి లేక తిప్పలు పడుతున్నారు

## ధర్మపురంలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి





సీకే న్యూస్ సెప్టెంబర్ 2 మంగళవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్: ధర్మపురం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ధర్మసాగర్ మండలం మాజీ అధ్యక్షులు టేకుమట్ల విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా నివ్వాళ్ళు అర్పించారు ఈ కార్యక్రమం లో ధర్మపురం గ్రామ మాజీ సర్పంచులు మునిగాల యాకుబ్. గొట్టం రావయ్యా. నాయకులు రావుల అనిల్ రెడ్డి. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భైరపాక దివాకర్. భారీగాలదయాకర్.
గొట్టంశ్రీను ,నంగునూరి రాజు కొలిపాక అనిల్. కొట్టె అనిల్. గ్రామ అధ్యక్షులు కుక్కల వెంకటస్వామి
మర్రిపెల్లి సదా నందం. ఎండి జంజీర్ పాషా.భరిగాలా రాజు భైరపాక సుమన్. కొయ్యడ రాజేందర్. సంజీవ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైస్సార్ అభిమానులు పాలుగోన్నారు.

## వినాయక నిమజ్జనం కోసం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద తగు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి



సీకే న్యూస్ సెప్టెంబర్ 2 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం రోజు జరుగనున్న వినాయక నిమ్మజనం కోసం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ,స్థానిక సిఐ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ పరిశీలించారు.
నిమ్మజనమం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, క్రేన్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేశారు.
వారివెంట ఎస్.ఐ నర్సింగరావు, కారోబర్ మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యం లో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ను జిల్లా ప్రెస్ క్లబ్ 33 మంది సభ్యులతోఏర్పాటు చేసిన స్టాఫ్ రిపోర్టర్ల బృందం కొత్తగూడెం తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను రేగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ సమాజం పట్ల అంకితభావం కలిగిన మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్, కార్యదర్శి ముత్యాల రాజేష్, సభ్యులు గోపి, గౌనెల సతీష్ కుమార్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు

## గోకారంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ జిల్లా నాయకులు గుండు దానయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో బుట్టు ఎల్లమ్మ, ( మాదారి) మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, ఆవులసత్యనారాయణ వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారు మైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, ఆవుల అంజయ్య, కసర బోయిన నరసింహ, మర్రి నాగరాజు, వెలిమినేటి వెంకటేశం,వేముల నరసింహ, భోగారం ఎల్లయ్య, బోగారం లక్ష్మయ్య వేముల చిన్న ఎట్టయ్య తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## చేగుంట మండల్ లో భారీ వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



సెప్టెంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల కేంద్రంలోనీ అనంతసాగర్ గ్రామంలో గత వారం క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా కూలిన ఇండ్లను పరిశీలించారు మరియు ఇబ్రహీంపూర్ లో రోడ్డు మరమ్మత్తులకు గురైన దానిని
సంబంధిత రెవెన్యూ, పంచాయతీరాజ్, హౌసింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు వరదల వలన అపార నష్టం వాటిల్లిన మేరకు క్షేత్రస్థాయిలో నష్ట అంచనాలు జరుగుతున్నాయన్నారు
హవేలీ ఘనపూర్, శంకరంపేట, రామాయంపేట, చేగుంట పెద్ద మండలాల్లో పెద్ద ఎత్తున వరద నష్టం వలన కల్వర్టులు కాజ్వే వేలు, రోడ్లు కోతలకు గురైనవని వివరించారు.
తాత్కాలిక మరమ్మతులు కొనసాగుతున్నాయని చెప్పారు.
జిల్లాలో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 1000 ఇల్లు , పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు, చాలా చోట్ల ఉన్నాయని అంచనాల ప్రకారం నష్టపరిహారం అందిస్తామని వివరించారు.
ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సెప్టెంబర్ నెలలో కూడా భారీ వర్ష సూచన ఉందని
వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు అప్రమత్తంగా ఉంటూ వర్షాలు వరదలు వలన వాగులు వంతెనలు వరద ఉధృతితో ప్రమాదకరస్థాయితో ప్రవహిస్తాయని దాటే ప్రయత్నం చేయకూడదని స్వీయ నియంత్రణ పాటించాలన్నారు.
సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ బాధ్యతగా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకోవాలని
డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా
లాంటి విష జ్వరాలు సోకకుండా ఉంటాయని చెప్పారు.
జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమ నిర్వహిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ ఆశలు ఏఎన్ఎం ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తూ ఎవరికైనా జ్వరాలు ఉంటే చికిత్సల నిమిత్తం పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించాలని
చెప్పారు.
ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు

## చేగుంట మండలంలో కళా ఉత్సవం ఘనంగా



సెప్టెంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల కేంద్రంలో మండల స్థాయిలో కళా ఉత్సవ్ పోటీలు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నిర్వహించారు. ఈ పోటీలో అన్ని గ్రామాల పాఠశాలలోని విద్యార్థులు పాల్గొన్నాయి. ఫోక్ గ్రూప్ డ్యాన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటప్రథమ స్థానం, సోలో క్లాసికల్ డ్యాన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోనల్ ప్రథమ స్థానం ,సోలో ఇన్స్ట్రుమెంట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కరాజ్ పేట్ ప్రథమ స్థానం, గ్రూప్ స్కిట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట ప్రథమ స్థానం ఎంపికైనట్లు చేగుంట మండల విద్యాధికారి నీరజ తెలిపారు. జడ్జిలుగా చల్ల రామకృష్ణ, సుమతి, విజయలత వివరించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, రావుల వెంకటేష్,నర్సింహా రావు, ఉమామహేశ్వరి,శారదా, కల్పన,రవిబాబు, నాగేష్, పరిశు రామ్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాటర్ క్యాన్లు పంపిణీ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బిజెపి పార్టీ కిసాన్ మోర్చా పులికొండ మండల అధ్యక్షులు కొత్త రామచందర్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ముద్దాపురం గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు ఉచితంగా వాటర్ క్యాన్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు బోల సుదర్శన్ జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ బిజెపి మండల కార్యదర్శి మందుల నాగరాజు మాజీ శక్తి కేంద్రం ఇన్చార్జి జక్కా నర్సిరెడ్డి బూత్ అధ్యక్షులు నర్సింహారెడ్డి మాజీభూత అధ్యక్షులు మంద రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాదారు ఎల్లమ్మ గారు అకస్మాత్తుగా మరణించడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు, యాదవ సంఘం అధ్యక్షులు,కసిర బోయిన లింగయ్య యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి సొంత నిధులు5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలె పాక చెమ్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కసిరా బోయిన నరసింహ యూత్ కాంగ్రెస్ లీడర్ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాదారు ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో బట్టు ఎల్లమ్మ మాదారు అనారోగ్యం వలన చనిపోయారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు సొంత నిధులు అందజేసిన రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు సి.ఎన్.రెడ్డి ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్ బండారి నరసింహారెడ్డి జినుకల దానయ్య చిట్టేడి దామోదర్ రెడ్డి పోలేపాక చెమ్మయ్య పోలేపాక చంద్రయ్య చిలకమర్రి కనకాచారి బండి రవి ఆవుల బిక్షపతి ఆవుల స్వామి ఆవుల సత్యనారాయణ ఓరుగంటి రామచంద్రం ఆవుల అంజయ్య జినుకల వెంకటేశం మర్రి నాగరాజు ఎలిమినేటి వెంకటేశం వేముల చిన్నట్టయ్య బోగారం యాదయ్య బోగారం లక్ష్మయ్య భోగారం దాసు జినుకల మహేష్ పాక నవీన్ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు ......

- రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్
- అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి
- కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహాశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 02,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్లు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం లో కలిశారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్ట్స్ బ్రోచర్‌ను కార్పొరేషన్ కమిషనర్ సుజాత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ సమాజం పట్ల అంకితభావం కలిగిన మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్, కార్యదర్శి ముత్యాల రాజేష్, సభ్యులు , గొనెల సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారుద

# 55వ రక్షణ పక్షోత్సవాల పోటీలను అద్భుత ప్రతిభ కనబరిచిన కొత్తగూడెం ఏరియా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 02,**
ఎంఎన్ ఆర్ గార్డెన్స్ శ్రీరాంపూర్ లో ఆదివారం జరిగిన 55వ రక్షణ పక్షోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్.బలరామ్, విశిష్ట అతిథిగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఉజ్వల్ థా హాజరయ్యారు. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాకు జె.వి.ఆర్. ఓసీ. %××% కి ఉపరితల గనుల గ్రూప్-1 విభాగంలో మొదటి బహుమతి, కిష్టారం ఓసి కి ఉపరితల గనుల గ్రూప్-3 విభాగంలో ద్వితీయ బహుమతి అలాగే గ్రూప్-3 కాంట్రాక్ట్ వర్కర్స్ విభాగంలో మొదటి బహుమతి, అండర్ గ్రౌండ్ గ్రూప్-1 విభాగంలో పద్మావతి ఖని మైన్ కు ద్వితీయ బహుమతి, అలాగే మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్స్ విభాగాలలో కొత్తగూడెం ఏరియా ఎంవిటీసీ కి ద్వితీయ బహుమతి అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవం లో భాగంగా నిర్వహించిన రక్షణ కు తీసుకుంటున్న చర్యల యందు వివిధ విభాగల సంబంధిత అధికారులు కొత్తగూడెం ఏరియా లోని అన్ని ఉపరితల అండర్ గ్రౌండ్ మైన్లను తనిఖీ చేసి ఈ బహుమతులను బహుకరించాలని ఇందులో కొత్తగూడెం ఏరియాకు అధిక సంఖ్యలో బహుమతులు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

అలాగే సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వారి దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో చేస్తున్నందుకుగాను ఈ బహుమతులను అందుకోవటం జరిగిందని, సింగరేణి సంస్థ ఉత్పత్తి లో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని ప్రమాదాలు జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతీ ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తీసుకుంటూ తమ పరిధిలోనికి లేనిది ఉన్నతాధికారుల దృష్టిలోనికి తీసుకెళ్తామని తెలియజేశారు.

# భార్యను హత్య చేసిన నిందితుడి అరెస్ట్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02,**బూర్గంపహాడ్ గ్రామంలో షేక్ షంషేర్ పాషా అనే వ్యక్తి గత కొంతకాలం నుండి అప్పులు చేసి గత నెల రోజుల నుండి ఏ పని చేయకుండా ఇంటి దగ్గరే ఉంటూ వృధా ఖర్చులు చేస్తుంటే ఇలా ఎందుకు చేస్తున్నావ్ అని తన భార్య షేక్ మహిముదా అడిగినందుకు కోపంతో ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఈ సంఘటన పై మృతురాలి తల్లి అయినా షేక్ సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని. మంగళవారం నిందితుడు షేక్ షంషీర్ పాషా ను పాల్వంచ సీఐ సతీష్ అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# 101% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కొత్తగూడెం ఏరియా.

- కొత్తగూడెం ఏరియాలో ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం ఆగస్టు నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 10.41లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 10.51 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 101% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు 57.75 లక్షల టన్నులకు గాను 59.21 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 103% శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని రోడ్డు రైల్ ద్వారా 12.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగష్టు నెల వరకు 65.78 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అని అలాగే నూతనంగా అనుమతులు వచ్చిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు.

## హనుమకొండ జిల్లా మాజీ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా పరిషత్ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ అత్త సింగారపు సుశీల దేవి అయిదవ దినం పురస్కరించుకొని వెళ్లిన బిజెపి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్





**సి కె న్యూస్ సెప్టెంబర్ 2 మంగళవారం అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**
హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ అత్తమ్మ సింగారపు సుశీల ఇటీవల మరణించగా నేడు మొగిలిచర్ల గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను , పరామర్శించిన బిజెపి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ .

# కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.



- మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు
- కెసిఆర్ పై సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.
- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా పెట్టుకుంది.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వరావుపేట ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 02,**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు సూచనలతో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళ వారం అశ్వారావుపేటలోని రింగు సెంటర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి డా. బీర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులర్పించి ఖమ్మం - రాజమండ్రి హైవేపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఏమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ 14సం. కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10సం.తెలంగాణ ప్రజలను కడుపున పెట్టుకొని పరిపాలన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారని. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చెయ్యలేక పరిపాలన చేతకాక ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో ప్రజలను డైవర్ట్ చేయడంకోసం అపరభగీరథుడు కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా కాంగ్రెస్ నాయకులు పెట్టుకున్నారని. తెలంగాణ రాష్ట్ర హెలికాప్టర్ ను సంబంధం లేని వ్యక్తి కోసం పక్క రాష్ట్రాలకు పంపే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఆరోపణలు చేస్తున్నారో ఆలోచించుకోవాలని. మేము కమిషన్ లు ఇవ్వలేము సారు అంటూ సెక్రటేరియట్ లో ధర్నాలు జరిగిన సంఘటనలు ఎవరి ప్రభుత్వం లో జరిగాయి అనేది కూడా ఆలోచించుకోవాలని. ప్రాజెక్ట్ ల వల్ల ఎంతో మందికి మంచి జరిగిందని. మా నియోజకవర్గానికి వస్తే పెద్దవాగు ప్రాజెక్ట్ పనులు చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలనే సోయి లేదనీ... అశ్వారావుపేట నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులు పూర్తి చెయ్యడం చేత కాదు కానీ పనులు చేసిన నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం ఒక్కటే వచ్చని. ఒక పక్క రాహుల్ గాంధీ సిబిఐ అనేది బీజేపీ పార్టీకి తొత్తులా వ్యవహరిస్తుందని అంటుంటే అదే పార్టీ ముఖ్యమంత్రి మాత్రం సీబీఐ మీద ప్రేమ వెదజల్లుతున్నాడని. సిబిఐ అంటే కాంగ్రెస్,బిజెపి ఇన్వెస్టిగేషన్ అని. ఎన్నికలు వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి బిజెపి సహాయంతో కావాలని కెసిఆర్ ని బద్నాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని. కాంగ్రెస్ మరియు బీజేపీ వాళ్ళవి అన్ని డ్రామాలేనని. బి ఆర్ ఎస్ పార్టీకి కొట్లాట కొత్తేమీ కాదని కెసిఆర్ జోలికొస్తే సహించేది లేదంటూ కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్ రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు,సున్నం నాగమణి, వగ్గెల పూజ, డా.భూక్యా ప్రసాద్,యుఎస్ ప్రకాష్ రావు,మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు వెంకన్న బాబు,దొడ్డ రమేష్,జూపల్లి రమణ రావు,అంకత ఉమా మహేశ్వరరావు, దారా యుగంధర్,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,సంక ప్రసాద్,సంపూర్ణ, నరసింహం, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి,ఫణీంద్ర,గూడవర్తి వెంకటేశ్వరరావు, గోవిందు, మోటార్ మోహన్,బిర్రం వెంకటేశ్వరరావు,అబ్దుల్ జిన్నా,జలగం వాసు,రావుల శ్రీను,యార్లగడ్డ శ్రీను, గాజుబోయిన ఏసు బాబు, బలుసు గోపి, వెంపాటి భారత్, పాకనాటి శ్రీను, వర ప్రసాద్,వీర రాజు, బుడే,చీకటి రామయ్య,తాళం సూరి, జక్కుల రాంబాబు,బుజ్జి బాబు,నవీన్,వంశీ, పాశం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, రమేష్, అశ్విన్,శేషాద్రి,వెంకమ్మ, తాండ్ర యుగంధర్, పొట్ట సత్యం, మద్దెల పుల్లారావు, సురేష్, తదితర నాయకులు ఉన్నారు.

# క్రీడల వలన మానసిక శారీరిక ఆరోగ్యంతో పాటు సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయి.

మండల విద్యాశాఖ అధికారి టి.రమ

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**భద్రాచలం మండలంలో మండల స్థాయి క్రీడోత్సవాలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, భద్రాచలం నందు ఘనంగా ప్రారంభించినారు. కార్యక్రమం ప్రారంభ సమావేశం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి టి. రమ కార్యక్రమ ప్రారంభోపన్యాసము చేస్తూ విద్యార్థులకు క్రీడలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాయని, క్రమ శిక్షణ జట్టు కృషి వంటి నైపుణ్యాలు నేర్పుతాయని ఒత్తిడి తగ్గిస్తాయని తెలియజేశారు. మంగళవారం, బుధవారం జరిగే మండల స్థాయి క్రీడల్లో మంగళవారం బాలికలు బుధవారం బాలురు పాల్గొంటారని కార్యక్రమాన్ని విజయవంతం చేయడాని కి సహకరించి నటువంటి బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మరియు మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. మండల స్థాయి క్రీడల్లో 13 పాఠశాలల నుండి విద్యార్థులు రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఎస్ ఎన్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్రాజుల గుట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, భద్రాచలం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, శ్రీ విద్యా ట్రస్టింగ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి హన్సి, పాఠశాల ఉపాధ్యాయులు, మండలం నుంచి వచ్చిన ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ధర్మాజీగూడెం గ్రామంలో ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్)సెప్టెంబర్ 2:**చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో మంగళవారం సంక్షేమానికి సరికొత్త నిర్వచనమిచ్చిన పాలకుడు, పేదవాడికి ధైర్యం ఇచ్చిన ప్రజానాయకుడు , తన చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మండల కాంగ్రెస్ కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంతం నరసింహారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చి రెడ్డి ,ఐతరాజు సత్తయ్య, ఐతరాజు బాలయ్య, ఐతరాజు కాశయ్య, ఐతరాజు రోశయ్య, వల్లబోతూ సత్తయ్య,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి నరసింహ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, గ్రామ శాఖ కోశాధికారి బద్రి పోషయ్య, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి జువ్వి నరసింహ, సీనియర్ నాయకులు దాసరి కిష్టయ్య,పగిళ్ల మోహన్ రెడ్డి, బద్రి రామలింగం, ఊదరి పోశయ్య, ఐత రాజు యాదగిరి, డాకోజి సతీష్ ,రాచకొండ వెంకటేష్,వల్లబోతూ కృష్ణ,వంగూరి సురేష్ , జంగం శేఖర్, సామిడి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ భరోసా,మహాలక్ష్మి పథకాలను తక్షణమే అమలు చేయాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్.
- 8 తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి..
- బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్..
- వ్యవసాయ కూలీలు, మహిళలు జయప్రదం చేయాలి.
- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో కేంద్ర ప్రభుత్వం..
- వ్యవసాయ కూలీలందరికీ మహాలక్ష్మి రు.2500, ఆత్మీయ భరోసా రు.12000 రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి..
- పెంచుతానన్న పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా కాకుండా ఒకేసారి మంజూరు చేయాలి.




**సీకే న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు,పాలేరు.** ఈనెల 8న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా వ్యవసాయ కూలీలు అందరు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లొ తాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ మీటింగ్ జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా దండి సురేష్ పాల్గొన్నారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ పేద కూలీల కుటుంబాల భరోసా కోసం యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీ పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పూరిత విధానాలతో వ్యవసాయ కార్మికుల్ని మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల హక్కులను ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు ద్వారా రాజ్యాంగబద్ధంగా ప్రజలకు దక్కాల్సిన హక్కులను సాధిస్తామని మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం శోచనీయమని ఆయన అన్నారు..అర్హులైన నిరుపేద వ్యవసాయ కూలీ మహిళలందరికీ మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12,000 హామీని తక్షణమే అమలు చేయాలని కొత్త పెన్షన్లు. పెన్షన్లు 2000 నుండి 4 వేలకు పెంపు వికలాంగుల పెన్షన్ 3వేల నుండి 6 వేలకు పెంపు అర్హులైన పేదలందరికీ విడతల వారీగా కాకుండా ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పోడు సాగుదారులందరికీ పట్టాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుని రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కూలీల పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ మాట్లాడుతూ..ఈనెల 8వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జిల్లాలోని వ్యవసాయ కూలీలంతా మహిళలందరూ ఐక్యంగా పెద్ద ఎత్తున తరలిరావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులు బత్తిని సీతారాములు,సింగారపు సత్యనారాయణ,పిట్టల రాంబాబు,బోడ చీనా,మేళ్లచెరువు వీరబాబు,మధారీ ఈశ్వరమ్మ,లచ్చిరాం,బట్టు, బాబురావు లు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు.

- ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**ఎటపాక మండలంలో చోడవరం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ల సూచనల మేరకు చోడవరం గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎటపాక మండల నాయకులు అందరూ కలిసి విగ్రహం దగ్గర కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్, వైయస్సార్ అమర్ రహే అను నినాదాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి ఎటపాక మండల నాయకుడు ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు) మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలపాలిటీ పెన్నిధి పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, రైతులకు ఉచిత కరెంటు బ్యాంకర్ల ద్వారా ఉచిత రుణాలు అందించి నటువంటి ఏకైక మహా వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమం అనే పదానికి పూర్తి అర్థాన్ని తెలియజేయడమే కాకుండా పూర్తి సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేసిన మహా నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. ఆయన పులివెందుల నుంచి పోటీ చేసి ఆరుసార్లు శాసనసభ సభ్యులుగా కడప నియోజకవర్గం నుంచి పోటీ చేసి నాలుగు సార్లు పార్లమెంటు సభ్యునిగా అడుగు పెట్టడం జరిగింది. రెండుసార్లు పిసిసి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. అంతేకాకుండా 1980 నుంచి 83 వరకు గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్యశాఖ, విద్యాశాఖ మొదలైన కీలక మంత్రి పదవులు కూడా చేపట్టడం జరిగింది. అంతేకాకుండా తండ్రికి తగ్గ తనయుడైనటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా 13% ఉన్న పేదరికాన్ని 4% కి తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దని తెలిపారు. అంతేకాకుండా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేదలకు నేరుగా డి బి టి రూపంలో నేరుగా వారు ఖాతాలో వేసిన గొప్ప నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు... కురినాల వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పగానే ఆరోగ్యశ్రీ 108 ఫీజు రీయింబర్స్మెంట్ అపర భగీరథుడు పేదలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందించిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని తెలిపి ఆయను

బాటలోనే తన తనయుడు అయినటువంటి వైయస్ జగన్ కూడా పేదల పక్షపాతి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు , జడ్పిటిసి ఉబ్బా సుష్మిత, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ పోడియం నాగమణి, కురినాల వెంకటేశ్వర్లు, దాసరి నరేష్, శీలం నాగేశ్వరరావు,బుద్ధ ఆదినారాయణ, బొర్రా రాంబాబు, ఎనమోలు రమేష్, ఘంటసాల రవి, గజ్జల శ్రీనివాస్, బత్తుల మహేష్, దేగల సురేష్, చల్లమని, మారాసు నాగేశ్వరరావు, కురుసం కృష్ణ తెల్లం శ్రీనివాసరావు కురుసం రాజశేఖర్, తెల్లం నవీన్ బాబు, సోయం రాంబాబు, మేడిపల్లి శ్రీను, సంపతి రామారావు, పేరాల మోహన్ మరియు వైఎస్ఆర్సిపి అభిమానులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు గని సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**తెలంగాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ , మిర్యాల రాజి రెడ్డి , ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదవత్ శాంత, వనమా రాఘవ పాల్గొన్నారు.

సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలు వెల్లడించడంతోపాటు 35% వాటా ప్రకటించి మరియు పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తున్నది. సింగరేణి సంస్థలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, కార్మికుల రక్షణ, సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయవలసిన బాధ్యతలను విస్మరించింది. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారు. ఇది అత్యంత గర్హనీయమైన చర్య. ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును, కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలని కోరుతున్నాం. కార్మికుల హక్కులను కాపాడటం, సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఘోరంగా విఫలమయ్యాయి. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యాని కి వంత పాడుతూ కాలక్షేపం చేస్తున్నాయి.

ఈ క్రింది డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తున్నది.



1)వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలి.
2)కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలి, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలి.
3)అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి. 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలి.
4)వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలి.
5)సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాం.
6)మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి.
7)35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10 క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి.
8) మారుపేర్లతో పనిచేస్తూ అన్ ఫిట్ అయినా కార్మికుల పిల్లలకు వన్ టైం సెటిల్మెంట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలి.
9)జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్)చేయాలి.
10)కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి. ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలి.

ఈ సమస్యల మీద డైరెక్టర్ పా గౌతమ్ పొట్రూ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది

ఈ ధర్నా కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెంట్రల్ కమిటీ సభ్యులు, బ్రాంచ్ సెక్రటరీలు, బ్రాంచి కమిటీ సభ్యులు, ఫిట్ సెక్రటరీలు, హిట్ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సింగరేణి కార్మికులు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## అల్వాల పల్లవి సాయికుమార్ కుమార్తె దియాన్ని జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన

డిసిసిబి జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్** :యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం %వాచీా% ఫంక్షనల్ లో జరిగిన అల్వల పల్లవి సాయికుమార్ కుమార్తె దియాన్ని జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన డిసిసిబి జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు మరియు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్%డ% బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్, సింగారం తాజా మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, ఆత్మకూరు బీఆరెస్స్ మండల అధ్యక్షులు చించు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లో నిషేధం

- దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),సెప్టెంబర్ 2 ,**బాల్య వివాహాలు నిర్వహించడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పేర్కొన్నారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై రూపొందించిన హెచ్చరిక బోర్డ్ ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థను వారి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.

హెచ్చరిక బోర్డులను ఆలయాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు రాతపూర్వక ఆదేశాలను జారీ చేశారు.

ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు

చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.

ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు




ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు

బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, కే శ్రీనివాస్ మరియు సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

● మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా



**సెప్టెంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రం లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి, మరియు మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ఆరవ వర్ధంతిని వేడుక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అతని తనయుడు దుబ్బాక ముద్దు బిడ్డ చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక, దుబ్బాక నియోజకవర్గాలలో చేరుకు ముత్యంరెడ్డి విజయం సాధించి మంత్రిగా ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరిగింది మరియు చేగుంట మండల కేంద్రానికి జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కలి వెడ్స్, అలానే వివిధ గ్రామాలలో,డ్వాక్రా మహిళా భవనాలు,మంజూరు చేసి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచిన, ఘనత మన చెరుకు ముత్యం రెడ్డి కె దక్కుతుంది అని అన్నారు, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు, అనంతరం చేగుంట తాసిల్దార్ కార్యాలయం ముందు అన్నదనం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## వలిగొండ పాత ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర అన్నదాన కార్యక్రమం మరియు గణేష్ మహారాజుకి ప్రత్యేక పూజలు నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని పాత ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర బొలుగుల కుమారస్వామి సంతోష్ కుటుంబ సభ్యులు పాల్గొని గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు.
ప్రతి సంవత్సరం గణేష్ మహారాజ్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏకలవ్య అసోసియేషన్ యూత్ సమక్షంలో ఏర్పాటు చేసుకుంటామని మీడియా ద్వారా మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దీపక్ గణేష్ లాస్యశ్రీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలుగుల నరసింహ ఉండాడి ఆంజనేయులు కోనేటి ఈదయ్య ఉండాడి యాదయ్య ఉండాడి మచ్చ గిరి ఉండాడి కిష్టయ్య చిన్న నానుపాటి పరమేశం అంగడి వేణు మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ సోలార్ విలేజ్ పై అవగాహనా సదస్సు

పాల్గొన్న డిపిఓ ఆశాలత



**తల్లాడ సెప్టెంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**డిపిఓ ఆశ లత ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం లొ భాగంగా ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా రూపొందించాలని ఎంఎన్ఆర్ఇ ఆదేశాల మేరకు మంగళవారం డిపిఓ మోడల్ సోలార్ విలేజ్లలో గుర్తించబడిన అన్నారుగూడెం గ్రామాన్ని సందర్శించారు ఈ ఈ సందర్భంగా డిపిఓ ఆశా లత మాట్లాడుతూ ఐదువేల మంది జనాభా కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా గుర్తించాలని ఇలా చేయడం వల్ల విద్యుత్ శక్తిని తగ్గించి సోలార్ శక్తి వల్ల వెలుగును పొందవచ్చు అని తెలియజేశారు ఈ సూర్య గారి పథకంలో ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగించుకోవచ్చని దీనికి బ్యాంకు ద్వారా సబ్సిడీ కూడా లభిస్తుందని రెండు లక్షల 20వేల రూపాయలకు గాను 80,000 సబ్సిడీగా లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపిఓ తో పాటు ఎండిఓ సురేష్ బాబు, అన్నారుగూడెం గ్రామపంచాయతీ సెక్రటరీ, విద్యుత్ శాఖ ఎస్ ఈ, డి ఈ, తల్లాడ సబ్స్టేషన్ ఏ ఈ తదితర అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా బూర్గంపాడు లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి...

### అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వైయస్ అభిమానులు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**బూర్గంపాడు మండల కేంద్ర ప్రధాన కూడలిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి వై యస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పార్టీ శ్రేణులు..
బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించి.., అనంతరం బూర్గంపాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ ఆర్ ను గుర్తు చేసుకుంటూ.. నాయకులు మాట్లాడుతూ జనం మదిలో మహానేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపిన దాతృత్వ నాయకుడు, బీడు భూముల్లో ఆనందపు సిరులు నింపేందుకు జలయజ్ఞం చేపట్టిన రైతు బాంధవుడు డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.
ఆ మహా నాయకుడు పెట్టిన ప్రతి పథకం ప్రజల కోసం, ప్రతి నిర్ణయం ప్రజా సంక్షేమం పరిపాలనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా, సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగం చేసి ఉమ్మడి తెలుగు రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్ర వేసి.. జన హృదయాలను గెలిచిన జననేత ఉత్తమ నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తుచేశారు.
డ్వాక్రా పథకం ద్వారా పావలా వడ్డీ రుణాలు, రాష్ట్రం లోని బడుగు బలహీనుల కోసం 108, 104, ఆరోగ్యశ్రీ వంటి వైద్య సేవలు ఎంతోమంది జీవితాలు ప్రాణాపాయ స్థితి బయటపడ్డారని తెలియజేశారు.
పేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఇప్పటివరకు ఇంజనీరింగ్ డాక్టర్లు కాగలిగారు, నాడు కిలో బియ్యం రూపాయి పథకం ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు, చిరస్మరణీయంగా నిలిచిపోయిన ఆ పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని, ఓటమి ఎరగని జన హృదయ నేత.. నింగికి ఎగిసిన ధ్రువతారగా ఆయన ప్రజా సేవ దీప్తి ఎప్పటికీ మసకబారదు అని.. పేదల తలరాతన మార్చిన విధాత అని కొనియాడిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.
సెప్టెంబర్ 2. 2009 మంగళవారం అంటే ఇదే రోజున ప్రజా కార్యక్రమాల కొరకు రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరినప్పుడు జరిగిన దుర్ఘటనలో మరణించినప్పుడు ఈ దేశంలో ఎవరికీ లేని విధంగా కొన్ని లక్షల మంది ఆహారం మరచి ఆర్తనాధాలతో తమ కుటుంబ సభ్యులు చనిపోతే ఎలా వేదనపడ్డారో అలా బాధపడ్డారని కొన్ని లక్షల కుటుంబాలలో ఈనాటికి ఆ మహానుభావుడు చిత్రపటాలను పెట్టుకొన్న వాళ్ళ ఎందరో ఉన్నారని, ఆవేదన వ్యక్తం చేశారు, నిరంతరం పేదల కోసం పాటుపడిన మహానుభావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవటానికి ప్రయత్నం చేయాలని వారి ఆశయాలను సాధించుకోవడానికి యువత ముందుకు రావాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు.
చరిత్రలో విన్న రామరాజ్యాన్ని కళ్ళ ముందు చూపించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలకు వివరించారు.
అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.
ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం మాజీ జడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, సీనియర్ నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా లీగల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, బూర్గంపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద నాగరాజు, భజన ప్రసాద్, కైపు శ్రీనివాస్ రెడ్డి, దాసరి సాంబ, శనగ కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుధాకర్ రెడ్డి, పినపాక నియోజకవర్గ సోషల్ మీడియా దునుకు రాము, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరనుంది..

- గిరిజన ప్రాంతమైన బెండలపాడు చారిత్రక ఘట్టం..
- పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు..
- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
మంగళవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగం లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు.
మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.




ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు.
ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు.
గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు.
ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు.
ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై కాళేశ్వరాన్ని ఆపటం సరైనది కాదు..

**తల్లాడలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..**

**తల్లాడ సెప్టెంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**కాళేశ్వరం ప్రాజెక్టు గోదావరి జలాలను ఆంధ్రకి తరలించే కుట్ర చేస్తుందని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల నిరసనకు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండలంలో రింగ్ రోడ్ లో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ, కాంగ్రెస్ కుమ్మక్కై ప్రాజెక్ట్ ని ఆపే ప్రయత్నం చేస్తుంది ఇది తగదని, తెలంగాణలోని బీడు భూముల్లో బంగారం పండించే విధంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుతుందన్నారు. దీనిని ఎండగట్టే ప్రయత్నం వెనుక ప్రభుత్వం నీచమైన రాజకీయాలను చేస్తుందని ధ్వజమెత్తారు. శరీరంలో ఏదైనా భాగం జబ్బు చేస్తే దానిని బాగు చేసుకుంటాం అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో వేదిక భాగం దగ్గర ఒక పిల్లర్ కుంకుపోయిన విషయం తెలిసినదే దానిని బాగు చేయాల్సింది పోయి దాని పూర్తిగా శాశ్వతంగా మూసివేసే కుట్ర చేస్తుందని, ఇతర రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే విధంగా ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ ఎన్నికల ముందు నాగార్జునసాగర్ ద్వారా పంటలకు నీరందకపోతే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లిన సందర్భంలో ఇదే కాళేశ్వరం నీరు బయన్న వాగు ద్వారా పాలేరు చెరువులో నింపి పంట పొలాలకు అందించిన ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అని ప్రజలు ఈ విషయాన్ని మర్చిపోవద్దని వారన్నారు. ఎన్ని వానలు వచ్చినా ఎన్ని వరదలు వచ్చిన 10 లక్షల కుసెక్కుల వరదలు వచ్చిన దృఢంగా తట్టుకొని నిలబడి ఉన్న ప్రాజెక్టును పూర్తిగా ఎండగట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని అలాగే టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ను బదనం చేయాలని సిబిఐ విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై మోడీ మరియు రేవంత్ రెడ్డి భారీ కుట్ర పందుతున్నారని వారన్నారు.

**రైతన్నకు యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం...**

రైతన్నకు సరైన సమయంలో యూరియా అందించకుండా కేంద్రంలోని బిజెపి పార్టీను మీరు సమన్వయం చేసుకోకుండా రైతన్నను బాధపెడుతున్నారని తెలిసి కూడా దీనిపై మీరు కానీ మీ ప్రభుత్వం పెద్దలు కానీ దీనిపై మాట్లాడరు. 10 ఎకరాలు ఉన్న రైతుకు కేవలం ఒక యూరియా కట్ట ఇస్తున్నారని
ప్రపంచంలోనే ఎత్తైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేస్తే అనేక ఇంగ్లీష్ ఛానల్ యొక్క ప్రాజెక్టు యొక్క గొప్పతనాన్ని గుర్తించి వరల్డ్ ప్రపంచవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచాన్ని తెలియజేశాయి. రెండో పక్కన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ యొక్క సొంత నిర్ణయం కాదు రిటైర్ ఇంజనీర్లు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ యొక్క సర్వే చేసి ఎండోమెంట్ ద్వారా ఆ యొక్క ప్రాజెక్టు నిర్మాణం చేపడితే సాంకేతిక కారణాలతో ప్రాజెక్టు మూడు పిల్లర్లు కూలిపోవడం జరిగింది. కానీ ప్రాజెక్టు మేడిగడ్డ కాదు కొన్ని వందల కిలోమీటర్ల పైపులైన్లు సబ్స్టేషన్లు స్వరంగా మార్గాలు అనేక రిజర్వాయర్కు నీరు అందించి సబ్స్టేషన్లు సొరంగా మార్గాలు ద్వారా కరువు ప్రీతి ప్రాంతమైన తెలంగాణ ఆహార ఉత్పత్తి భారతదేశంలోనే మొదటి స్థానంలో ఇవాళ తంజావూరునే తలదన్నే విధంగా ఆహార ఉత్పత్తిలో తెలంగాణ వచ్చిందంటే దానికి కారణం కాళేశ్వరం ప్రాజెక్టు కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. ఇంత బంగారు తెలంగాణ మన కళ్ళ ముందు ఉంటే ఇబ్బంది పెట్టాలని మీరు చూస్తున్నారు అంటే ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని ఇది పూర్తిగా స్వస్తి పలకాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు పిల్లర్లు రిపేర్ చేసి తెలంగాణ సమాజానికి రైతాంగానికి చక్కగా సాగునీరు అందించే విధంగాఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని కేసీఆర్ పై సిబిఐ విచారణ ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు షేక్ ఈసూబ్, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, కటికి నరసింహారావు, రేగళ్ల సత్యం, పరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, మాజీ ఎంపీటీసీ కనకయ్య, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, వనిగండ్ల అశోక్, తేలూరు రఘు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాని బాక్సాఫీస్.. ఇప్పటికే 400 కోట్లు ఉందంటే..

టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోల మధ్య కఠినమైన పోటీ నడుస్తున్న సమయంలో నాని మాత్రం తన ప్రత్యేకమైన స్థాయిని సాధించుకున్నాడు. వరుసగా సినిమాలు చేస్తూ, విభిన్న కథలను ఎంచుకుంటూ, బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించడంలో నాని ఎప్పుడూ ముందుంటున్నాడు. డిసాస్టర్ అయిన కొన్ని సినిమాల తర్వాత కూడా ఆయన తన క్రేజ్‌ను కొనసాగించడం విశేషం.

ఇటీవల నాని చేసిన నాలుగు సినిమాలు కలిపి ఏకంగా 400 కోట్ల గ్రాస్ వసూలు చేశాయి. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం, హిట్ 3 సినిమాలు కలిపి ఈ అద్భుతమైన రికార్డును సాధించాయి. దాంతో మీడియం రేంజ్ హీరోల్లో నానిని అందుకోవడం మిగతావారికి సాధ్యం కావడం లేదు.

**బ్లాక్‌బస్టర్ల లెక్కలు**

దసరా సినిమా 115 కోట్ల గ్రాస్ వసూలు చేయగా, హాయ్ నాన్న 74 కోట్ల మార్క్ చేరింది. ఆ తర్వాత సరిపోదా శనివారం 100 కోట్ల గ్రాస్‌తో నానిని మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. తాజాగా హిట్ 3 సినిమా 111 కోట్ల గ్రాస్ సాధించింది. ఈ నాలుగు సినిమాల కలిపి లెక్క 400 కోట్లకు పైగా వెళ్లి నానిని మీడియం రేంజ్ హీరోల్లో లీడర్‌గా నిలిపింది.



**అతిపెద్ద బడ్జెట్ మూవీ ప్యారడైజ్**

ఇక ఇప్పుడు నాని తన కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్ మూవీ 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నాడు. సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. జడల్ అనే పాత్రలో నాని నెవ్వర్ బిఫోర్ లుక్‌లో కనబడబోతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది.

**ఇండస్ట్రీలో టాక్ ఏమిటంటే**

ప్యారడైజ్ సినిమాతో నాని కనీసం 200 కోట్ల గ్రాస్ మార్క్‌ను ఈజీగా చేరుకుంటాడని ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. సినిమాకు కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉంటే 300 కోట్ల వరకు కూడా వెళ్లే ఛాన్స్ ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఎనిమిది భాషల్లో రిలీజ్ అవ్వడం వలన ప్యారడైజ్ పాన్ ఇండియా లెవెల్‌లో మంచి బాక్సాఫీస్ రేంజ్ చూపిస్తుందని అంచనా.

ఇప్పటి వరకూ సాధించిన 400 కోట్ల మార్క్‌తో పాటు, రాబోయే ప్యారడైజ్ విజయం సాధిస్తే నాని రేంజ్ మరో లెవెల్ కు వెళ్తుందని చెప్పవచ్చు. మీడియం రేంజ్ హీరోలలో మాత్రమే కాకుండా, టాప్ స్టార్ల సరసన కూడా నిలిచే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి.



తాజా పసుపు నేపథ్య స్నాప్‌లలో ప్రగ్యా నయన్ అబ్బురపరుస్తుంది



ఆషికా రంగనాథ్‌తో సింప్లిసిటీ దాని బెస్ట్

## ఇక చాలు.. సోలోగా జీవించడం నేర్చుకుంటున్న శ్రీలీల



పెళ్లిసందడి సినిమాతో తెరంగేట్రం చేసింది శ్రీలీల. ఆ తర్వాత ధమాక సినిమాతో భారీ విజయం అందుకుంది అమ్మడు. ఇక తగ్గేదేలే అన్నట్లు వరుస సినిమాలతో దూసుకుపోయింది. రవితేజ, మహేశ్ బాబు, నితిన్, లాంటి బడా హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. కెరీర్ ప్రారంభంలో ఈమె జోరు చూసి షాక్ అయ్యారు. వరుస సినిమాలతో ప్రతి మూడు నాలుగు నెలలకో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేది.దీంతో కన్నడ, తెలుగే కాదు బాలీవుడ్, కోలీవుడ్ లోనూ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అయితే ఆమె కెరీర్ లో ఎదుగుదలకు శ్రీలీల తల్లి స్వర్ణలతే ముఖ్య కారణం. శ్రీలీలను ఆమె తల్లి మొదట్నుంచీ ప్రోత్సహిస్తూ వస్తోంది. ముఖ్యంగా శ్రీలీల ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చినప్పుడు ఆమె వయసు చిన్నది కావడంతో తల్లి మద్దతుగా నిలిచారు. శ్రీలీలతో పాటుగా సెట్స్ దాకా వెళ్లడం, షెడ్యూల్ అరేంజ్ మెంట్, రెమ్యూనరేషన్, సినిమా స్క్రిప్ట్ వినడం ఇలాంటి పనులన్నీ స్వర్ణలత చూసుకునేవారు.అలా టాలీవుడ్‌కే పరిమితం కాకుండా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాలని ప్రోత్సహించడం ద్వారానే శ్రీలీల తన పరిధి, మార్కెట్ ను పెంచుకుంది. అయితే ఇండస్ట్రీలోకి వచ్చి ఐదేళ్లు దాటిపోయింది. ఇప్పటికే 10కి పైగా సినిమాలు, పలు ఇండస్ట్రీలో పని చేయడంతో శ్రీలీల క్రమంగా తన కెరీర్ వ్యవహారాలను స్వయంగా నిర్వహించడం నేర్చుకుంటోంది. కెరీర్‌లోని ప్రతి అంశాన్ని తల్లి మార్గదర్శకంలో కాకుండా తానే స్వయంగా నిర్వహించుకోవాలి అని అనుకుంటోంది. అందుకే సోలోగా జీవించడం, సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం అలవాటు చేసుకుంటుందట.ఇటీవల జగపతి బాబుతో జరిగిన జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోలోనే శ్రీలీల ఈ విషయాన్ని వెల్లడించింది. కొన్ని నెలల క్రితం వరకు, ఒకే రూమ్ లో తన తల్లి లేకుండా నిద్రపోలేదని వెల్లడించింది. అయితే, కాలక్రమేణా ఆమె సోలో లైఫ్ జీవించడానికి అలవాటు పడటం ప్రారంభించిందట. అందుకే వ్యక్తిగతంగా, వృత్తిపరంగా తన ప్రయాణాన్ని తాను చక్కబెట్టేసుకుంటుంది.శ్రీలీల ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. హరీశ్ శంకర్ ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా థియేటర్లలోకి ఎప్పుడు వస్తుందో క్లారిటీ లేదు.